

# కొత్తగూడేనికి నేనున్నా..

## నేను రాజకీయాల్లో ఉన్నా... రాజకీయాలు అంటేనే సేవా

- ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆగవు
- అర్హత లేని వాళ్లు సైతం అనే మాటలు పడాల్సిన అవసరం లేదు
- రాజకీయాల్లో బురదను కడగాలంటే బురదలోకి దిగాల్సిందే..
- వెనుదిరిగి చూడొద్దు ముందుకు దూసుకెళుతూ ఉండండి
- కొత్తగూడెం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటమే నా లక్ష్యం
- ప్రపంచంలో ఎవరు ఏ యుద్ధం గెలిచినా అది యువకులతోనే
- నా కార్యక్రమాలకు జండా, ఎజెండా కులం, మతం ఏమి లేవు
- డైరెక్టర్ హెల్త్, జీఎస్సార్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు
- కొత్తగూడెం క్లబ్‌లో డాక్టర్ జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువశక్తి ప్రారంభం

శామ్, ఏప్రిల్ 08(కెరటం ప్రతినిధి)





**" ఇనుప నరాలు,ఉక్కు కండరాలు ఉన్న వంద మంది యువకులను ఇస్తే ఈ దేశాన్ని మార్చి చూపిస్తా అన్న స్వామి వివేకానంద మాటల స్ఫూర్తితోనే కొత్తగూడెం యువశక్తి నిర్వహిస్తున్నాం. యువత ఎందులోనూ తక్కువ కాదు మీలో అపారమైన శక్తిసామర్థ్యలు నైపుణ్యాలు ఉన్నాయి. అది గుర్తించిన రోజే మార్పు మొదలవుతుంది. కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు తాత గారి, నాన్నగారి భావాలకు దాసులు. కొత్తగూడేనికి నేనున్నా.. ఎన్ని అడ్డంకులు వచ్చినా నేను చేయాలనుకున్న పనులు ఆగవు.. అర్హత లేని వాళ్లు సైతం అనే మాటలు పడాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో బురదను కడగాలంటే బురదలోకి దిగాల్సిందే.. వెనుదిరిగి చూడొద్దు ముందుకు దూసుకెళుతూ ఉండండి.. కొత్తగూడెం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటమే నా లక్ష్యం.. నేను రాజకీయాల్లో ఉన్నా... రాజకీయాలు అంటేనే సేవా. ప్రపంచంలో ఎవరు ఏ యుద్ధం గెలిచినా అది యువకులతోనే.. " అని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ హెల్త్, డాక్టర్ జీఎస్సార్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు.**

కొత్తగూడెం క్లబ్‌లో డాక్టర్ జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన యువశక్తి కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలతో డాక్టర్ గడల, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంపా నాగేశ్వరావు, కాంపల్లి కనకేష్, కిలారు నాగేశ్వరరావుతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాయకత్వ లక్షణాలు వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై యంగ్ లీడర్స్ వర్క్ షాప్ యువశక్తి కార్యక్రమం రెండు రోజులు కొనసాగుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ గడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తన కార్యక్రమాలకు జండా, ఎజెండా కులం, మతం ఏమి లేవని, రాబోయే రోజుల్లో జిఎస్సార్ ట్రస్ట్ ద్వారా ఏవైతే కార్యక్రమాలు ఉన్నాయో వాటిలో మిమ్మల్ని అందర్ని భాగస్వాములను చేస్తామని చెప్పారు. కొత్తగూడెం కేంద్రంగా చేస్తున్న కార్యక్రమాలు జిల్లా అంత విస్తరిస్తామన్నారు. కుల వృత్తుల కోసం సృష్టించిన కులాలు, అందరిదీ మానవ కులం.. కుల, మతాలు మనం సృష్టించుకున్నవి. వర్ణ వ్యవస్థ మనకు మనం బతకడం కోసం సృష్టించుకున్న కుల వృత్తులు. కులాలు ఇప్పుడు మనకు మనకు తగాదా పెడుతున్నాయని, యువత ఈ ఉచ్చులో నుండి, మతాల మత్తులోనుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. యువత ఆలోచించాలి, ఆలోచించక పోతే భవిష్యత్తు నాశనం అవుతుందని, జీవితంలో ముందుకు పోతుంటే ఇబ్బందులు పెట్టేవాళ్ళు, వాళ్ళ గురించి ఎదుర్కోవడం గురించీ ఆలోచిస్తే అక్కడే ఉండి పోతామని, ఎక్కడ ఆగిపోవద్దని, ముందుకు పోతుండాలని, వెనక్కి తిరిగి చూడొద్దు అన్నారు.

మన ప్రాంత యువతి యువకులు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం చాలా దోహదపడుతుందని, ఆధునిక భారతదేశం ప్రపంచంలో ఒక మహత్తర శక్తిగా ఎదిగేందుకు యువతరం పాత్ర చాలా ముఖ్యం అన్నారు. డా. జీయస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించామని, ఇప్పుడు ఉజ్వల భవిష్యత్ కోసం నా ప్రాంత యువతకి మోటివేషన్ తరగతులు అవసరమని గంపా నాగేశ్వరావుతో పాటుగా వారి మిత్ర బృందంతో రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శ్రద్ధతో విని నీతో పాటు మీ స్నేహితులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ యువశక్తి కార్యక్రమంకు 1246 మంది క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగా స్పాట్లో మరో 386 మొత్తం 1632 మంది రిజిస్ట్రేషన్ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతి యువకులు, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.